తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 192 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | మంగళవారం 17 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## టిపిసిసి ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన
# చలో రాజ్ భవన్...
### పాల్గొననున్న సీఎం రేవంత్ రెడ్డి



- అదానీ, మణిపూర్ అంశాలను నిరసిస్తూ ఛలో రాజ్ భవన్
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన
- నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి ర్యాలీగా వెళ్లనున్న నేతలు

**శాసనసభ / హైదరాబాద్ :** ఎల్లుండి ఛలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహించాలని తెలంగాణ పీసీసీ నిర్ణయించింది. టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నేతలు పాల్గొననున్నారు.గౌతమ్ అదానీ, మణిపూర్ అంశాలపై ప్రధాని నరేంద్రమోదీ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ ఈ ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. గౌతమ్ అదానీ ఆర్థిక అవకతవకలకు పాల్పడినట్లు అమెరికాలో కేసు నమోదైన విషయం సంచలనంగా మారిన విషయం తెలిసిందే. అలాగే మణిపూర్‌లో అల్లర్లు జరిగినప్పటికీ ప్రధాని మోదీ ఇప్పటి వరకు అక్కడకు వెళ్లలేదని కాంగ్రెస్ ఆరోపిస్తోంది.వీటిని నిరసిస్తూ ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఏఐసీసీ పిలుపునిచ్చింది. దీంతో 18వ తేదీ ఉదయం 11 గంటలకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం నుంచి ర్యాలీగా రాజ్ భవన్‌కు వెళ్లనున్నారు.




## డిసెంబరు 17న లోక్‌సభ ముందుకు
# 'జమిలి'బిల్లు..!

- 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ప్రణాళిక పార్లమెంట్ ముందుకురానుంది.
- 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును లోక్‌సభ లో ప్రవేశపెట్టనుంది.
- అతిపెద్ద పార్టీ అయిన భాజపా నుంచి ఒక ఎంపీ కమిటీ ఛైర్మన్‌గా ఉంటారు.

మిగతా »»4లో

## స్ఫూర్తి
### ఓ యాత్రికుడా..

ఓ యాత్రికుడా
ఆధ్యాత్మిక జీవులం

మీ ఆత్మలో ఒక జీవశక్తి ఉంది,
ఆ జీవితాన్ని వెతకండి.

నీ దేహ పర్వతంలో ఒక రత్నం ఉంది,
ఆ గనిని వెతకండి.

ఓ యాత్రికుడా,
మీరు దాని కోసం
వెతుకుతున్నట్లయితే,
బయటికి చూడకండి,
మీ లోపల చూసుకోండి
మరియు దానిని వెతకండి...

మనమందరం భౌతిక అనుభవాన్ని
కలిగి ఉన్న ఆధ్యాత్మిక జీవులం.
మనము గ్రానైట్ మధ్యలో మాణిక్యాలం.

మనము అద్భుతమైన మెజెస్టితో
నిండిపోయాము,
కాని మనము మన ధూళి చెరలో
ముడుచుకొని వాడిపోవాలని
పట్టుబట్టాము.

హృదయ వసంత సౌమ్యత నుండి
ఎందుకు తాజాగా మారకూడదు?
ఎందుకు నవ్వకూడదు

గులాబీలా? ఎందుకు పెర్ఫ్యూమ్ వ్యాప్తి
చేయకూడదు?

**- భూతం ముత్యాలు**

# అప్పటి నుంచే కొత్త రేషన్ కార్డులు..
### మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన



- చాలా ఏళ్లుగా స్టేట్‌లో రేషన్ కార్డులు మంజూరు చేయలేదు.
- కొత్తగా మ్యారేజ్ చేసుకున్న వారు రేషన్ కార్డుల కోసం వెయిట్ చేస్తున్నారు.
- రాష్ట్రంలో అమలయ్యే చాలా ప్రభుత్వ స్కీమ్‌లకు రేషన్ కార్డు లింక్ ఉంది.

**శాసనసభ / హైదరాబాద్ :** కొత్త రేషన్ కార్డుల కోసం తెలంగాణలో లక్షలాది మంది ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు.చాలా ఏళ్లుగా స్టేట్‌లో రేషన్ కార్డులు మంజూరు చేయలేదు. దీంతో కుటుంబాలు వేరు పడిన వారితో పాటు కొత్తగా మ్యారేజ్ చేసుకున్న వారు రేషన్ కార్డుల కోసం వెయిట్ చేస్తున్నారు.ఎప్పుడెప్పుడు కార్డులు జారీ చేస్తారా అని ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో అమలయ్యే చాలా ప్రభుత్వ స్కీమ్‌లకు రేషన్ కార్డు లింక్ ఉంది. దీంతో వీటి కోసం ఆసక్తిగా నిరీక్షిస్తున్నారు.

మిగతా »»4లో

# భూములు ఇవ్వకపోతే జైల్లో పెడతారా?

- వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై ప్రత్యేక చర్చ జరపాలని స్పీకర్‌ను కోరాం.
- జైల్లో రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు.
- సీఎం ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు.. ఒక్కపైసా తేలేదు.



**శాసనసభ / హైదరాబాద్ :** అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం సభను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం చెప్పిన అబద్ధాలు ఆర్బీఐ నివేదికలో తేటతెల్లమైందన్నారు.అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సభను తప్పుదోవ పట్టిస్తున్నారని సభాహక్కుల ఉల్లంఘన కింద నోటీసులు ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పులపై వాస్తవాలను సరి చేసుకుంటే ఇబ్బందేమీ లేదన్నారు.

## త్వరలో ఇరు దేశాల మధ్య
# రక్షణ సహకార ఒప్పందం



**ఢిల్లీ / శాసనసభ :** భారత్ – శ్రీలంకల మధ్య త్వరలో రక్షణ సహకార ఒప్పందం కుదుర్చుకోవాలని నిర్ణయించినట్లు సోమవారం ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు.భూ జల అధ్యయనంపై ఇరు దేశాలు పరస్పరం సహకరిం చుకోవాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. ప్రాంతీయ శాంతి, భద్రత మరియు అభివృద్ధికి కొలంబో సెక్యూరిటీ కాన్క్లేవ్ ఓ ముఖ్యమైన వేదికగా ఇరుదేశాలు భావిస్తున్నాయని శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకెతో కలిసి చేసిన సంయుక్త ప్రకటనలో ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలు మన నాగరికతతో ముడిపడి ఉన్నాయని అన్నారు.

మిగతా »»4లో

# ఏ జిల్లానూ రద్దు చేయబోవడం లేదు:
### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- తెలంగాణలో పలు కొత్త జిల్లాల రద్దు..?
- గతకొన్ని రోజులుగా ప్రచారం
- జిల్లాల రద్దుపై మంత్రి పొంగులేటి క్లారిటీ



**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ జిల్లాను కూడా రద్దు చేయబోదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ... ఏ జిల్లాను రద్దు చేయబోమని, అసలు పాత జిల్లాలను రద్దు చేసే ఆలోచనే తమ ప్రభుత్వానికి లేదని వెల్లడించారు.ముఖ్యమంత్రి పలుమార్లు ఢిల్లీకి వెళుతున్నారని, కానీ నిధులు తెచ్చారా? అని బీఆర్ఎస్ నేతలు చేస్తోన్న విమర్శలపై కూడా మంత్రి స్పందించారు. ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా కేంద్రం వద్దకు తరచూ నిధుల కోసం వెళ్లడం సాధారణ విషయమేనని, కానీ వెళ్లిన ప్రతిసారీ నిధులు రావని గుర్తించాలన్నారు.తెలంగాణ వచ్చాక పదేళ్లు బీఆర్ఎస్ పాలించిందని, వారి హయాంలో కేంద్రం నుంచి తెలంగాణకు ఎన్ని నిధులు తీసుకువచ్చారో అందరికీ తెలుసని విమర్శించారు. తమది పేదల ప్రభుత్వమన్నారు. పేదల కోసం అనునిత్యం పని చేస్తామన్నారు.

## జాబ్ క్యాలెండర్ ప్రకారం
# నోటిఫికేషన్లు
## జారీ చేస్తామని స్పష్టీకరణ




- రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను దశలవారీగా భర్తీ చేస్తామన్న భట్టి విక్రమార్క
- ఖాళీలను అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షలు నిర్వహిస్తామని వెల్లడి

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు
### భూమిలేనివారికి
# రూ.6 వేలు..




# నేడు ఏపీ పర్యటనకు రాష్ట్రపతి..
### AIIMS ప్రథమ స్నాతకోత్సవంలో పాల్గొననున్న ముర్ము..




**ఢిల్లీ / శాసనసభ :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు..ఈ పర్యటనలో ఆమె గుంటూరు జిల్లా మంగళగిరిలోని AIIMS ప్రథమ స్నాతకోత్సవంలో పాల్గొననున్నారు..రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు అనగా.. ఈ నెల 17వ తేదీన రాష్ట్రానికి రానున్న సందర్భంగా ఏర్పాట్లను పూర్తి చేశారు కలెక్టర్ నాగలక్ష్మి.. ఇప్పటికే వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆమె.. తగిన ఆదేశాలు జారీ చేశారు.. రాష్ట్రపతితో పాటు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహా పలువురు వీఐపీలు హాజరుకానున్న నేపథ్యంలో ఎయిమ్స్‌ను సందర్శించి తీసుకోవలసిన జాగ్రత్తలపై కీలక సూచనలు చేశారు..నేడు గుంటూరు జిల్లాలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పర్యటించనున్న నేపథ్యంలో.. విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నారు అధికార యంత్రాంగం.

వివరాలు »»4లో

# వికృత రూపం దాలుస్తున్న ఆదానీ, అంబానీల స్నేహం

## దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదాని,అంబానీ లతో చేస్తున్న స్నేహం వికృత రూపం దాలుస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు.







**చండూర్ డిసెంబర్ 16 (శాసనసభ న్యూస్) :** పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా తృతీయ మహాసభల సందర్భంగా సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎస్ఎమ్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన ప్రతినిధుల సభకు హాజరైన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల కష్టార్జితంతో పోగేసిన సంపదను ఆదాని,అంబానీలకు దోచిపెట్టడం సరికాదన్నారు.సౌర విద్యుత్ ప్రాజెక్టుల కోసం విదేశాల్లో సేకరించిన70,80 వేలకోట్ల సంపదను లంచాల రూపకంగా ఏపీ ముఖ్యమంత్రి జగన్ కు రూ .17 వందల ఇచ్చినట్లు అమెరికా ప్రభుత్వం బయట పెట్టిందన్నారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆదాని ఇచ్చిన రూ.100 కోట్లు తిరిగి ఇవ్వడం సంతోషకరమైన అన్నారు.దావోస్ నగరంలో నిర్వహించిన జాయింట్ మీటింగ్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదాని,అంబానీలతో కుదుర్చుకున్న రూ.12400 ల కోట్ల సంగతి ఏంటో ప్రజల ముందు బహిర్గతం చేయాలన్నారు. జెమిలీ ఎన్నికలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం దీన్ని సీపీఐ(ఎం) పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు.బిజెపి ప్రభుత్వం శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో జమిలి ఎన్నికల బిల్లు పెట్టనుందన్నారు. జమలి ఎన్నికలు ఫెడరల్ వ్యవస్థను దెబ్బ తీయడమే కాకుండా రాష్ట్రాల స్వయం శక్తిని బలహీనపరు స్తుందన్నారు. ఎన్నికల ఖర్చులు తగ్గకపోను మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. జమిలి ఎన్నికలు దేశ సంక్షేమానికి మంచివి కావన్నారు. ఒక రాష్ట్రంలో అవిశ్వాసంతో ప్రభుత్వం కూలిపోతే తిరిగి ఎన్నికలు నిర్వహించరా? అన్నారు. 6 గ్యారంటీల పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా ఉత్సవాలు చేయడం లో అర్థం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలయ్యాయో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే చెప్పుతున్న ప్రజాసామ్య పరిరక్షణ ఏడవ గ్యారంటీ అమలు చేయడం లేదన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లకు కూల్చడం, రామగుండం అడవులు నరకడం, ప్రాజెక్టుల పేదల భూములు గుంజుకోవడం, గ్రూపు వన్ విద్యార్థుల అరెస్టు చేయడం ఆ ప్రజాస్వామ్యకం కాదా అని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా ఏమీ లేదన్నారు. ముఖ్యమంత్రిలు ఎక్కడికి పోతే అక్కడ సిపిఐ(ఎం) నాయకులన అరెస్టు చేయడంలో ఇద్దరూ ఒకటే అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేసి పాలించాలని కోరారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడితే సిపిఐ(ఎం) చూస్తూ ఊరుకోదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జూలకంటి రంగారెడ్డి,పోతినేని సుదర్శన్, బొంతల చంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్,రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ మడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధ,పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మంగా నర్సింహులు, మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం,దోనూరి నర్సిరెడ్డి,దాసరి పాండు, మేక అశోక్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,ఎండి పాషా, మండల కార్యదర్శి గంగాదేవీ సైదులు, కార్యదర్శి గోషిక కరుణాకర్, జిల్లా డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ,గడ్డం వెంకటేష్ మండల నాయకులు రాగిరు కిష్టయ్య, తడక మోహన్,చింతల సుదర్శన్,పల్లె శివకుమార్,బోదాస్ వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం ఈశ్వర్ కుటుంబానికి బీఎల్ఎం ఫౌండేషన్ బాసట

## చివరి శ్వాస వరకు డప్పు కళాకారుడుగా గుర్తింపు



**యాచారం శాసనసభ న్యూస్,( డిసెంబర్ 16 ) :** గడ్డం ఈశ్వర్ కుటుంబానికి బీఎల్ఎం ఫౌండేషన్ బాసటగా నిలిచింది. ప్రముఖ డప్పు మాస్టర్ తెలంగాణ ఉద్యమ కళాకారుడు గడ్డం ఈశ్వర్ ఇటీవల మరణించడంతో సోమవారం ఆతని కుటుంబానికి బీఎల్ఎం ఫౌండేషన్ చైర్మన్ బోద చంద్రప్రకాష్ కుటుంబాన్ని పరామర్శించి ఫౌండేషన్ తరఫున నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రముఖ కళాకారుడు గడ్డం ఈశ్వర్ మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈశ్వర్ కుటుంబానికి బీఎల్ఎం ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. తమకు అందించిన ఈ సాయం ఆ కుటుంబానికి బాసటగా నిలుస్తుందన్నారు. గడ్డం ఈశ్వర్ కుటుంబాన్ని మానవతా దృక్పథంతో ఆదుకోవాలన్నారు. కడు పేదరికంలో పుట్టిన ఈశ్వర్ కుటుంబాన్ని మానవతావాదులు ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం గడ్డం ఈశ్వర్ కుటుంబ సభ్యులు బీఎల్ఎం ఫౌండేషన్ చైర్మన్ బోద చంద్రప్రకాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు కొంకణి విజయ్ కుమార్, శివరాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సి సి రోడ్డు పనులు ప్రారంభించిన

## - కొరిమి ఓంకారము



**చండూర్ డిసెంబర్ 16 శాసనసభ న్యూస్) :** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో దుబ్బగూడెం నుండి ఉడతలపల్లి వరకు సిసి రోడ్డు మంజూరు అయినది. చండూరు మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం కొబ్బరికాయ కోటి పనులు ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కావలి ఆంజనేయులు, గంట తుశయ్య, కావలి శ్రీను, సీముల భీమయ్య, సింగం కృష్ణ, కారిగు అంజయ్య, పుల్కారం కృష్ణయ్య, బొమ్మరిల్లు నాగేష్, బుషిపాక శంకర్, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# 100వ సిపిఐ వసంతాలు ఘనంగా నిర్వహించాలి

## - మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు.

**చింతపల్లి,శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 16 :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 100వ వసంతాలు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించుకోవాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని పీకే మల్లేపల్లి గ్రామంలో గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల పక్షాన అనేక ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 30న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభకు నల్లగొండ జిల్లా నలుమూలల నుండి కార్యకర్తలు ప్రజాసంఘాల



నాయకులు,కార్మికులు,మహిళలు,విద్యార్థులు వేల సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, అంజల్ రావు, బుచ్చయ్య, శేఖరా చారి, లక్ష్మయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి

## మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్



**యాచారం శాసన సభ న్యూస్ (డిసెంబర్ 16) :** తెలంగాణ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని మేడివల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి నిరుపేదలను ఆదుకోవాలన్నారు. సోమవారం యాచారం మండల కేంద్రంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ...ప్రభుత్వం ఇండ్లు ఇస్తుందని గ్రామాల్లోని పేదలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. గ్రామాల్లో అధికారులు సర్వేలు నిర్వహిస్తున్నారని, ఇందిరమ్మ కమిటీలను కూడా గ్రామాల్లో వేశారన్నారు. అందులో నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాలని ఆమె కోరారు. ఇండ్లు లేక ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం సైతం కేటాహించి, ఇండ్లు నిర్మించి ఇస్తే నిరుపేదలను అదుకున్నవారవుతారని తెలిపారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో పేదలు ఎన్నో ఆశలు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు, రాజకీయ ఒత్తిడులకు గురి కాకుండా నిజమైన అబ్దిదారులకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

- **మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవిఇవ్వాలని మంచాల మండలం కాంగ్రెస్ కమిటీ తీర్మానం.**
- **కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండె మోనిజయమ్మ.**





**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 16 :** మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు వింజమూరి రాంరెడ్డి ఆధ్వర్యంలో మండలం కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మంచాల మండలంలోని అన్ని గ్రామాల గ్రామశాఖల అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండె మోని జయమ్మ. సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మమంత్ రెడ్డి. కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత కొన్ని గ్రామాల్లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు నామినేటెడ్ పదవులలో అన్యాయం జరిగింది వాస్తవమని అన్నారు. ఇప్పటి నుండి ఇలాంటి సమస్యలు తలెత్తకుండా అందరం కలిసికట్టుగా ఉండి ఎలాంటి పదవులు రావాలన్నా మండలం అధ్యక్షుని ఆధ్వర్యంలో మండల కమిటీ తీర్మానం చేసిన వారికే పదవులు వచ్చేలా చూస్తామన్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి పార్టీ కోసం కష్ట పడ్డ ప్రతి సీనియర్ నాయకుడికి న్యాయం జరుగుతుందని మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యర్తలు అందరూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని మన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ఇప్పటి నుండే ప్రచారం చేస్తూ ప్రజలతో మమేకమై స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్దం కావాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన కొర్ర పాండు నాయక్ ను మంచాల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల రాఘవను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండలం అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్, మంచాల మండలం సహకార బ్యాంక్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్ యాదవ్, మంచాలా మండలం మహిళా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, మహిళా జిల్లా నాయకురాలు కల్పన,మంచాల మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి, మంచాల మండలం మాజీ కోఆప్షన్ నెంబర్ యండి వాజిద్,మాజీ మండల అధ్యక్షుడు గుండె మోని మల్లేష్ ముదిరాజ్,నోముల ఎంపిటిసి జయనందం, మాజీ సర్పంచ్ లు మోతీ రాం నాయక్, జిల మోని సత్తయ్య ముదిరాజ్,సపావట్ శ్రీధర్ నాయక్, యం. మల్లేష్,పాత్ లోత్ శ్రీనివాస్ నాయక్, ఆంబోతు కిసాన్ నాయక్, ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల భాష,చెన్న రెడ్డి గూడ అధ్యక్షుడు పగడాల లక్ష్మణ్,తిప్పయి గూడ అధ్యక్షుడు జెనిగె కొమురయ్య,చిత్తా పూర్ అధ్యక్షుడు జిల మోని పాండు ముదిరాజ్,మంచాల అధ్యక్షుడు రావుల శ్రీనివాస్, జపాల అధ్యక్షుడు దశరథ,నోముల అధ్యక్షుడు పాశం వెంకటేష్ గౌడ్,లోయపల్లి అధ్యక్షుడు మాధగోని శివ గౌడ్,దాద్ పల్లి అధ్యక్షుడు నర్సింగ్ శేఖర్ గౌడ్,చిదేడు అధ్యక్షుడు బుస్సు శ్రీనివాస్ ముదిరాజ్, సత్య తండా అధ్యక్షుడు బాలు నాయక్,ఎల్లమ్మ తండా అధ్యక్షుడు గోపి నాయక్, తాళ్ళ పల్లి గూడ అధ్యక్షుడు నరసింహ్మ,అగపల్లి అధ్యక్షుడు యస్ రాజు,కాగాజ్ ఘాట్ అధ్యక్షుడు కందుకూరి జంగయ్య,వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాల లోని గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 16 :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహిస్తున్న గ్రూప్–II పరీక్షా కేంద్రాన్ని పరీక్షల నిర్వహణలో భాగంగా రెండవ రోజు సోమవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా అభ్యర్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాల్లోని మౌలిక సదుపాయాలతో పాటు వైద్య సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షకు హాజరు అయ్యే అభ్యర్థులను, పరీక్ష కేంద్రాలకు అనుమతించే క్రమంలో అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.

# మానవత్వం చాటుకున్న మంచాల ఇన్స్పెక్టర్ మధు




**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 16 :** గ్రూప్ 2 ఎగ్జామ్స్ రాసేందుకు వచ్చిన ఓ గర్భిణీ మహిళ పట్ల పోలీసులు మానవత్వాన్ని చాటుకున్నారు.ఇబ్రహీంపట్నం పరిధి లోని శ్రీ ఇందూ కాలేజీ లో గ్రూప్2 పరిక్షలు రాసేందుకు వచ్చిన ఓ గర్భిణీ స్త్రీ మేన్ గేట్ నుండి 400మీటర్ల దూరం ఉన్న పరీక్ష కేంద్రానికి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్న గర్భిణీ స్త్రీ ని గమనించిన మంచాల సిఐ మధు, ఏఎస్ఐ సతీష్ కుమార్ లు తన పోలీస్ వాహనంలో పరీక్ష కేంద్రానికి పంపించారు. గతంలో గ్రూప్ వన్ పరీక్ష కేంద్రం నుంచి పరీక్ష రాసి ఇంటికి వెళ్లే క్రమంలో ఇలాగే భారీ వర్షంలో ఇబ్బంది పడుతున్న ఒక స్త్రీని సిఐ మధు శేరిగుడాలోని వారి ఇంటికి చేర్చారు. అదేవిధంగా సోమవారం శ్రీ ఇందులో గర్భిణీ స్త్రీ పట్ల ఉదారతను చాటిన సిఐ మధు, ఏ ఎస్ ఐ సతీష్ కుమార్ లను పలువురు ప్రశంసించారు.

# పప్పరవి గౌడ్ మృతి బాధాకరం

## కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 16 :** మంచాల మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త పప్పు రవి గౌడ్ స్వర్గస్తులైన విషయం తెలుసు కున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ యాడ్ డైరెక్టర్ ఎల్లేష్ ,చంద్రయ్య,మార సురేష్, శివ, శ్రీనివాస్, ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో లీడర్ శ్రీనివాస్ గౌడ్, కోటి రాథోడ్, కాంగ్రెస్ నాయకులు రవి గౌడ్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అదేవిధంగా ఆర్థిక సాయం కూడా అందించారు. ప్రభుత్వపరంగా, పార్టీ పరంగా ఎలాంటి బెనిఫిట్స్ ఉన్నా అతి త్వరలో రవి కుటుంబానికి చెందేలా చూస్తామని, వారి కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని విష్ణువర్ధన్ రెడ్డి చెప్పారు.

# అక్రమ అరెస్టులతో సర్పంచుల ఉద్యమాలను ఆపలేరు

## - ఇబ్రహీంపట్నం మండలంలో మాజీ సర్పంచుల అరెస్ట్.



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 16 :** సోమవారం నాడు అసెంబ్లీ కార్యదర్శికి సర్పంచుల పెండింగ్ బిల్లులపై వినతి పత్రం సమర్పిద్దామని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్పంచుల సంఘం పిలుపుమేరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి హైదరాబాదు అసెంబ్లీ కార్యదర్శి వద్దకు బయలుదేరిన ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ గ్రామ మాజీ సర్పంచ్ చిలుకల యాదగిరి, పోచారం మాజీ సర్పంచ్ అరుణమ్మ రవీందర్ గౌడ్,లను పోలీసులు అదుపులోకి తీసుకొని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. సోమవారం సర్పంచుల పెండింగ్ బిల్లులపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా అసెంబ్లీ కార్యదర్శి వాస్తవాలు తెలియజేయాలనే ఉద్దేశంతో పూర్తి వివరాలతో అసెంబ్లీ కార్యదర్శికి వినతి పత్రం సమర్పిద్దామని రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో కార్యచరణ రూపొందించడం జరిగింది. కానీ అక్రమ అరెస్టులతో సర్పంచులను పోలీస్ స్టేషన్లలో బంధించడం అనేది చట్ట వ్యతిరేకమని, న్యాయంగా చేసిన పనులకు సంవత్సరం నుంచి బిల్లులు చెల్లించమని ఆందోళన బాట పట్టిన సర్పంచులను ఎక్కడి కక్కడ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి తూట్లు పడవడమేనని చిలకల యాదగిరి అన్నారు. అక్రమ అరెస్టులతో సర్పంచుల ఉద్యమాన్ని అణచివేయలేరని ప్రభుత్వం, పోలీసులు గుర్తించాలని అన్నారు. ప్రభుత్వం గుర్తించి పెండింగ్ బిల్లులు ఇచ్చి మాజీ సర్పంచులకు తగు న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని తులేకలాన్ మాజి సర్పంచ్ చిలకల యాదగిరి అన్నారు.

# కల్వర్టు పనులను శరవేగంగా పూర్తి చేయాలి

## - రాష్ట్ర సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి.



**జహీరాబాద్ శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 16 :** జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో శ్రీరామ్ వీధి వార్డులో కల్వర్టు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని కాలనీ ప్రజలు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. కాలనికి సంబంధించిన నాయకులుగిరిధర్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి అధికారులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి పనులను ప్రారంభించారు. ఈ విషయంపై శ్రీరామ్ వీధి ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర సెట్విన్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి




**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 16 :** యాచారం మండలం నంది వనపర్తి గ్రామంలో గల బస్టాప్ దగ్గర ఒక గుర్తు తెలియని వ్యక్తికి ఫిట్స్ రావడంతో కింద పడిపోగా అక్కడ దగ్గరలో గల వ్యక్తులు అంబులెన్స్ కు సమాచారం అందించగా అంబులెన్స్ సిబ్బంది వచ్చి పరీక్షించగా ఆవ్యక్తి మరణించాడని చెప్పడంతో నంది వనపర్తి కారోబార్ ముఖం మహేందర్ యాచారం పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఈ విషయమై యాచారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది.చనిపోయిన వ్యక్తి వయస్సు సుమారు 50 సంవత్సరాలుగా ఉంటుందని, పొడవు 5.6 అడుగులు నల్లటి షూటరు, నల్లటి ప్యాంటు ధరించి ఉన్నాడని, ఈ వ్యక్తి తాలూకు ఎవరైనా తెలిసిన వారు ఉంటే స్టేషన్ ను సంప్రదించాలని యాచారం పోలీసులు కోరారు.

# పురుటి నొప్పులతోనే గ్రూప్-2 పరీక్ష రాసిన అభ్యర్థి



**శాసనసభ /హైదరాబాద్ :** పురుటి నొప్పులతోనే ఓ అభ్యర్థి గ్రూప్-2 పరీక్ష రాసిన ఆసక్తికర ఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటుచేసుకుంది. బల్మూరు మండలం బాణాల గ్రామానికి చెందిన రేవతి అనే నిండు గర్భిణీ మహిళ నాగర్ కర్నూల్ పట్టిన జెడ్పీ హైస్కూల్‌లో గ్రూప్-2 పరీక్ష రాసేందుకు వెళ్లారు.పరీక్ష రాస్తున్న సమయంలోనే ఆమెకు పురుటి నొప్పులు రాగా.. అప్రమత్తమైన పరీక్ష నిర్వహణ అధికారులు..ఆమెను హాస్పిటల్‌కు తీసుకెళ్లేందుకు సిద్ధం అయ్యారు. అందుకు ఆమె అంగీకరించకుండా.. పరీక్ష రాస్తానని పట్టుబట్టారు. మరోవైపు ఆమె కాన్పు తేదీ కూడా ఇవాళే కావడంతో పరీక్ష నిర్వహణ సిబ్బంది కాస్త ఆందోళనకు గురయ్యారు. పురుటి నొప్పులు వస్తున్నా పరీక్ష రాస్తానని చెప్పడంతో అధికారులు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పరీక్షా కేంద్రంలో 108 అంబులెన్స్‌ను కూడా సిద్ధంగా ఉంచారు. ఆ గర్భిణి కోసం ప్రత్యేక వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి.. ఎప్పుడు తీవ్ర నొప్పులు వచ్చినా ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు అన్నీ సిద్ధంగా ఉంచారు. పరీక్షా కేంద్రం వద్ద రేవతి భర్త, తల్లి అందుబాటులో ఉంచారు. ఆ నొప్పులతోనే అభ్యర్థి పరీక్షను పూర్తి చేశారు.

# ప్రజావాణికి (67 ) ఫిర్యాదులు





**రంగారెడ్డి జిల్లా కలెక్టర్,శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 16 :** ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ - 52,ఇతర శాఖలకు - 15, మొత్తం 67 దరఖస్తులు అందాయి.అనంతరం జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వేను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇంటింటి సర్వేను ఒక ప్రణాళికా పరంగా నిర్వహించాలని, మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావు లేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా, పూర్తి పారదర్శకంగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతనంగా ప్రవేశపెట్టిన డైట్ ను సంక్షేమ హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని రకాల పాఠశాలలో అమలు జరిగేలా ప్రతి ఒక్కరు పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు

## సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా





**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 16 :** మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెండిగ్ బిల్లులు,వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో 48 గంటల ధర్నాను నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో నాయకులు పాల్గొని మాట్లాడారు. మధ్యాహ్న భోజన పథకం యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు వై. స్వప్న,శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జి. కవిత, సిఐటియు జిల్లా నాయకులు పొచమోని కృష్ణ,ఏర్పుల నర్సింహ్మ,శేఖర్,బి. బాలరాజు,ఏళ్లేష్,మధ్యాహ్న భోజన పథకం యూనియన్ అధ్యక్షురాలు అలివేలు,ఉపా అధ్యక్షులు గణేష్, పద్మ, నరేందర్ సహాయ కార్యదర్శి శ్రీను,కోశాధికారి సరిత నాయకులు లక్షమ్మమ్మ, స్వాతి,శిరీష, సావిత్రి, అక్కమ్మ,భాస్కర్, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయెల్ దాడిలో జర్నలిస్ట్ జజీరా మృతి,

## ఉగ్రవాదిగా ఐడీఎఫ్ వెల్లడి




**శాసనసభ /డెస్క్ :** పశ్చిమాసియాలో ఇంకా యుద్ధం కొనసాగుతోంది. హమాస్ అంతమే లక్ష్యంగా గాజాపై ఐడీఎఫ్ దళాలు విరుచుకుపడుతున్నాయి. తాజాగా జరిగిన దాడిలో 69 మంది పాలస్తీనా పౌరులు మృతి చెందగా, పలువురు గాయపడ్డారని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. గాయపడినవారిలో ముగ్గురు జర్నలిస్టులు, ఐదుగురు పాలస్తీనా పౌర రక్షకులు ఉన్నారని తెలిపింది. ఇదిలా ఉంటే ఐడీఎఫ్ దళాల దాడుల్లో జర్నలిస్ట్ అల్ జజీరా ప్రాణాలు కోల్పోయాడు. అయితే ఇతడు ఉగ్రవాది అంటూ తాజాగా ఇజ్రాయెల్ పేర్కొంది. గతంలో ఇతడు ఇస్లామిక్ జిహాద్‌లో భాగమని స్పష్టం చేసింది.అక్టోబర్ 7, 2023లో హమాస్.. అకస్మాత్తుగా ఇజ్రాయెల్‌పై విరుచుకుపడింది. ఇజ్రాయెల్ పౌరులను బందీలుగా తీసుకువెళ్లిపోయారు. దీంతో ఇజ్రాయెల్ ప్రతీకారంతో రగిలిపోయింది. ఆ నాటి నుంచి హమాస్ అంతమే లక్ష్యంగా గాజాపై దాడులకు తెగబడింది. దీంతో గాజా దాదాపు సర్వనాశనం అయింది. హమాస్‌కు మద్దతు పలికిన హిజ్బుల్లాపై కూడా ఐడీఎఫ్ దళాలు దాడి చేశాయి. ఈ ఘటనలో హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా హతమయ్యాడు. అనంతరం ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పై కాలు దువ్వింది. దీంతో ఇరాన్ అణు కేంద్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేసి ధ్వంసం చేసింది. ప్రస్తుతం లెబనాన్-ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం జరగడంతో ఎలాంటి దాడులు జరగడం లేదు.ప్రస్తుతం లెబనీయులు ఊపిరి పీల్చుకుంటున్నారు. గాజాపై మాత్రం ఇజ్రాయెల్ భీకరదాడులు సాగిస్తోంది. అయితే వైట్‌హౌస్‌లోకి అడుగుపెట్టేలోపు గాజాపై యుద్ధం ఆగాలని ట్రంప్ సూచించారు. వచ్చే నెలలోనే ట్రంప్.. అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణం చేయనున్నారు. ఆలోపు ఏం జరుగుతుందో చూడాలి.

# వారు మాట్లాడితే తప్పుకాదా?..



**శాసనసభ /హైదరాబాద్ :**అసెంబ్లీ జరిగే సమయంలో విధాన పరమైన ప్రకటనలు అసెంబ్లీ ఆవరణలో చేయొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ లాబీ వద్ద చిట్ చాట్ లో కేటీఆర్ మాట్లాడుతూ..అసెంబ్లీ జరిగే సమయంలో విధాన పరమైన ప్రకటనలు బయట చేయొద్దని తెలిపారు. అసెంబ్లీ సమయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై బయట మాట్లాడారని తెలిపారు. ఇది ఎంత వరకు సబబు అని స్పీకర్ ను ప్రశ్నించామన్నారు. వారు చేస్తే తప్పుకాదు.. అదేపని మేము చేస్తే తప్పా? అని ప్రశ్నించారు. ప్లే కార్డులు తేవద్దు అంటున్నారని మండిపడ్డారు. ఫోటోలు తీయొద్దు అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే లకు ప్రవేశం లేదు అంటున్నారని అన్నారు. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు.. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేలు మొత్తం ఇక్కడే తిరిగేవారని కేటీఆర్ గుర్తుచేశారు. 2009-14 వరకు అసెంబ్లీలో తప్పుదోవ పట్టిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాము. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మీద జరుగుతున్న పరాజితం.. ఒడిపోయాన కాంగ్రెస్ అభ్యర్థులను వేదికలపై కూర్చోబెడుతున్నారని మండిపడ్డారుద. దీనిపై చర్య తీసుకోవాలని కోరామన్నారు. లాగచర్ల రైతుల అంశంపై చర్చకు అవకాశం ఇవ్వాలని కోరామని తెలిపారు. అప్పుల విషయంలో తప్పులు చెబుతున్నారని మండిపడ్డారు. ఆర్బీఐ రూ.3 లక్షల 90 వేళా కోట్లు అంటే, ప్రభుత్వమెమో రూ.6 లక్షల 90 వేళా కోట్లు అంటున్నారని , ఇది తప్పన్నారు. దీనిపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చామన్నారు. ఇది కూడా సభలో చర్చకు అనుమతి ఇవ్వాలని కోరామని చిట్ చాట్ లో కేటీఆర్ వివరించారు.

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోలేదు..

## ఏపీకి పోతుంది అనేది ప్రచారం మాత్రమే!



**శాసనసభ / హైదరాబాద్ :** హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోలేదని.. చంద్రబాబు రాగానే ఏపీకి పోతుంది అనేది ప్రచారం మాత్రమేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.అమరావతిలో వరద వల్ల ఏపీకి ఇన్వెస్ట్మెంట్ వెళ్లే పరిస్థితి లేదన్నారు. అమరావతిలో వరద వల్ల ఇన్వెస్ట్మెంట్ పెట్టే వాళ్లకు భయం పట్టుకుందని మంత్రి అన్నారు. మీడియా చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడారు. హైదరాబాద్ బెంగుళూరుకు ఇన్వెస్టర్లు వస్తున్నారన్నారు. హైడ్రా భయం ప్రజల్లో మాత్రం లేదన్న ఆయన.. మొదట్లో తప్పుడు ప్రచారం జరిగినా ఇప్పుడు నిజం తెలిసిందన్నారు.అప్పులపై కేటీఆర్, బీఆర్ఎస్ నిజాలు తెలుసుకోవాలన్నారు. కార్పొరేషన్ లోన్స్‌తో కలిపి మొత్తం లెక్కలను బీఆర్ఎస్ వాళ్లు బయటపెట్టాలన్నారు. కార్పొరేషన్ పేరుతో చేసే అప్పులు సైతం ప్రభుత్వం ఖాతాలోకి వస్తాయి అనేది కేటీఆర్ తెలుసుకోవాలన్నారు. 7లక్షల 20వేల కోట్లు తెలంగాణ రాష్ట్రానికి అప్పులు ఉన్నాయన్నారు. శాసన సభలో ఎవరి పాత్ర వారిదే.. ప్రివిలేజ్ మోషన్ ఇవ్వడం వాళ్ల హక్కు అంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా కొసరుతో కొట్లాడుతున్నారన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఆయన సభలో కూర్చొని ఉండగా.. మాట్లాడాలనే కోరిక తనకు ఉందన్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్‌లో ఆదాయం పెరుగుతోందన్నారు. కాంగ్రెస్ ఏడాది కాలంపై ఎలాంటి వ్యతిరేకత లేదని%ా% వైఎస్ఆర్ సమయంలో కూడా ఇలానే ప్రచారం జరిగిందన్నారు. రెండు మూడు ఏళ్లలో అన్ని సర్దుకున్నాయని.. వర్షాలు బాగా పడ్డాయన్నారు. అదానీ విషయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ పాలసీనే రాష్ట్రంలో అమలు జరుగుతుందన్నారు.భూమి లేని నిరుపేదలకు రూ.12000 ఇవ్వడం వల్ల సుమారు 15 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరనుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. 1000 కోట్లు విడుదల చేసే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు. సంక్రాతికి రైతు భరోసా, ఆసరా పెన్షన్ల విడుదలకు యత్నిస్తున్నామన్నారు. గత రెండు మూడు సంవత్సరాల నుంచి పోల్చుకుంటే స్థాంప్స్ %a%రిజిస్ట్రేషన్ ఆదాయం పెరిగిందన్నారు. గత మూడు నెలల నుండి రియల్ ఎస్టేట్ పెరిగిందని మంత్రి వెల్లడించారు.

# లొంగిపోయిన మావోలపై వరాల జల్లు..

## ఇల్లుతో పాటు ఉపాధి కల్పిస్తామని ప్రకటన



**శాసనసభ / న్యూఢిల్లీ :** లొంగిపోయిన మావోయిస్టులపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వరాల జల్లు కురిపించారు.బస్తర్‌లో లొంగిపోయిన మావోయిస్టులకు 15,000 ఇళ్లు కట్టిస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు.ఛత్తీస్‌గడ్ పర్యటన సందర్భంగా అమిత్ షా ఈ కీలక ప్రకటన చేశారు. లొంగిపోయిన మావోయిస్టులకు ఇల్లుతో పాటు జీవనోపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రధాని మోడీ ప్రభుత్వం పునరావాసం కల్పించడానికి సాధ్యమైన ప్రతిదాన్ని చేస్తుందని తెలిపారు. ప్రతి కుటుంబానికి ఆవు లేదా గేదెను, పాడి సహకార సంఘాలు నిర్మించడానికి సహాయం చేస్తామన్నారు. అంతే కాకుండా ప్రతినెల రూ.15,000 ఆదాయం కల్పిస్తామని అమిత్ షా స్పష్టంచేశారు. ఆదివారం బస్తర్ ఒలింపిక్స్ ముగింపు కార్యక్రమంలో అమిత్ షా పాల్గొని మావోలకు గట్టి సందేశం ఇచ్చారు. హింసను విడనాడి పునరావాసం ఎంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. హింసను విడనాడితే పునరావాసం కల్పించే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. హింసను విడనాడకపోతే భద్రత దళాలు ధీటుగా ఎదుర్కొంటాయని వార్నింగ్ ఇచ్చారు.ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 287 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారని.. 837 మంది లొంగిపోయారని చెప్పారు. 952 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం బస్తర్ అభివృద్ధి చెందుతోందన్నారు. 2026 బస్తర్ ఒలింపిక్స్ కోసం వచ్చినప్పుడు.. బస్తర్ చాలా మారిందని చెప్పగలనన్నారు. బస్తర్‌లో అసమానమైన ప్రకృతి సౌందర్యం ఉందని చెప్పారు. ఈ ప్రాంతం ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. భవిష్యత్‌లో కాశ్మీర్ కంటే బస్తర్‌కే ఎక్కువ మంది పర్యాటకులు వస్తారని అమిత్ షా పేర్కొన్నారు.

# మొత్తం 12 వేల స్కూల్స్ మూత పడే అవకాశం



**శాసనసభ / హైదరాబాద్:** మొత్తం 12 వేల స్కూల్స్ మూత పడే అవకాశం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఐదు లక్షల విద్యా భరోసా ఇస్తా అన్నప్పుడు సంఖ్య పెరగాలి కానీ, ఎందుకు 2 లక్షలు తగ్గింది?అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. 10 మంది విద్యార్థులు ఉన్న 4 వేల స్కూల్స్ ను వేరే స్కూల్స్ కి మార్చాలన్నారు. విద్యాశాఖకు సంబంధించి ప్రభుత్వం సమాధానం చెప్పదని అర్థం అవుతుందన్నారు. 1913 జీరో ఎన్ రోల్ మెంట్ అని చెప్తున్నారని తెలిపారు. కేసీఆర్ మన ఊరు మన బడి పేరుతో విద్యా వ్యవస్థలను బలోపేతం చేశారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు 30 హామీలు ఇచ్చిందన్నారు. ఐదు లక్షల విద్యాబరోసా ఇస్తా అన్నప్పుడు సంఖ్య పెరగాలి.. కానీ ఎందుకు 2 లక్షలు తగ్గిందన్నారు.10 మంది విద్యార్థులు ఉన్న 4 వేల స్కూల్స్ ను వేరే స్కూల్స్ కి మార్చాలన్నారు. మొత్తం 12 వేల స్కూల్స్ మూత పడే అవకాశం ఉందన్నారు. మన ఊరు లో భాగంగా స్కూల్స్ లో కేసీఆర్ బ్రేక్ పాస్ట్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఎందుకు ఏర్పాటు చేయట్లేదు? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. గురుకులాలలో పేద ప్రజలు చదువుకుంటున్నారని, వారికి విషఆహారం పెడుతున్నారని మండిప్డారు. ఇప్పటికే 49 మంది విద్యార్థులు చని పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ప్రభుత్వం పారిపోయిందన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వట్లేదు..సర్పంచులకు బిల్లులు ఇవ్వట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం వీటిపై సమీక్షించుకోవాలని సూచించారు.

# ప్రజా సమస్యలను
## చర్చించడానికి భయమేస్తుంది..



**శాసనసభ / హైదరాబాద్ :** ప్రజా సమస్యలను చర్చించడానికి భయమేస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. శాసన సభలో ఎప్పుడూ కూడా ప్రతిపక్షాలను వ్యతిరేకిస్తున్నారని మండిపడ్డారు.ప్రజాస్వామ్యం అంటేనే అందరి మాటలను వినేట్టు ఉండటమని గుర్తు చేశారు. ప్రజలకు సంబంధించిన అవకతవకల గురించి చర్చించడమే ఈ సభ యొక్క ఉద్దేశ్యం అన్నారు. ప్రభుత్వ నిర్ణయాల వల్ల, అధికారుల నిర్లక్ష్యం వల్ల జరుగుతున్న విషయాలు ప్రజలకు తెలియాలనేది బీఆర్ఎస్ ఉద్దేశ్యం అన్నారు. ప్రభుత్వం ప్రజలను హింస చేస్తుంది.. మేము ప్రజలకు అండగా ఉన్నామన్నారు.లగచర్ల రైతులకు బేడీలు వేస్తూ హాస్పిటల్ కు తీసుకెళ్తున్నారని తెలిపారు. సభలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళాలి అని ప్రయత్నం చేస్తుంటే పారిపోతున్నారని తెలిపారు. స్పీకర్ గా కూర్చున్నపుడు కాంగ్రెస్ తరపు వారని మరచిపోవాలన్నారు. స్పీకర్ కాంగ్రెస్ పక్షపాతిగా ఉండటం కరెక్ట్ కాదన్నారు. మాదాక వచ్చేసరికి వాయిదా వేయడం కరెక్ట్ కాదని తెలిపారు. ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చిన సంగతి లేదని అన్నారు. లాగచర్ల బాధితులకు అండగా ఉంటామన్నారు. అసెంబ్లీ నడిచినన్ని రోజులు లగచర్ల భాదితులు తరుపున పోరాడడానికి బీఆర్ఎస్ సిద్ధంగా ఉందన్నారు.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో గాయపడిన శ్రీతేజ్ ఇప్పుడు ఎలా ఉన్నాడంటే?



**శాసనసభ / హైదరాబాద్ :** ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద ఈ నెల 4వ తేదీ రాత్రి పుష్ప-2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందగా..బాలుడు తీవ్రంగా గాయపడి హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సినీ నటుడు అల్లు అర్జున్‌తో పాటు సంధ్య థియేటర్ యాజమాన్యంపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో గాయపడిన శ్రీతేజ్ ఐసీయూలో వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్నారు. ఇక శ్రీతేజ్ వైటల్స్ అన్నీ కొద్దిగా నిలకడగా ఉన్నాయని అంటున్నారు. ఆహారాన్ని తీసుకోగలుగుతున్నాడు అని, అప్పుడప్పుడు ఫీవర్ ఉంటోంది అని తెలుస్తోంది. పూర్తిగా స్పృహలో అయితే లేదు, అప్పుడప్పుడు ఫిట్స్ లాంటి కదలికలు ఉన్నాయని, ప్రత్యేకంగా శ్రీతేజ్ ను వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలుస్తోంది.

## త్వరలో ఇరు దేశాల మధ్య రక్షణ సహకార ఒప్పందం

భారత్లో పాలీ భాషకు క్లాసికల్ లాంగ్వేజ్ హోదా ఇచ్చినపుడు, శ్రీలంకలో కూడా వేడుకలు జరుపుకున్నారని అన్నారు.శ్రీలంక అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం తన తొలి విదేశీ పర్యటన కోసం భారత్ను ఎంచుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. రెండు దేశాలు భవిష్యత్ దృక్పథాన్ని అనుసరించాయని ప్రధాని ప్రక టించారు. ఆర్థిక సహకారంలో భాగంగా పెట్టుబడి ఆధారిత వృద్ధి, కనెక్టివిటీకి ప్రాధాన్యతనిచ్చామని అన్నారు. డిజిటల్, భౌతిక మరియు ఇంధన కనెక్టివిటీ తమ భాగస్వామ్యానికి ముఖ్యమైన మూలస్తంభాలుగా ఉంటాయని తాము నిర్ణయించుకున్నామని అన్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకె ఆదివారం న్యూఢిల్లీ చేరుకున్న సంగతి తెలిసిందే. సోమవారం ఆయన ప్రధాని మోడీతో సమావేశమయ్యారు.

## నేడు ఏపీ పర్యటనకు రాష్ట్రపతి..AIIMS ప్రథమ స్నాతకోత్సవంలో పాల్గొననున్న ముర్ము..

మంగళగిరి AIIMS ప్రథమ స్నాతకోత్సవంలో పాల్గొనడం కోసం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. నేడు ఉదయం 11:20 గంటలకు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు.. అక్కడి నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి మధ్యాహ్నం 12.05 గంటలకు మంగళగిరి ఎయిమ్స్ కు చేరుకోనున్న రాష్ట్రపతి.. మధ్యాహ్నం 1:15 గంటల వరకు ఆ కార్యక్రమంలో పాల్గొంటారు.. ఎంబీబీఎస్ తొలి (2018) బ్యాచ్ విద్యార్థుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పురస్కారాలు ప్రదానం చేయనున్నారు.. ఏపీ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ఏపీ సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి ప్రతాపరావు జాదవ్, ఏపీ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఏపీ మంత్రి నారా లోకేష్ గౌరవ అతిథులుగా హాజరుకానున్నారు.. స్నాతకోత్సవ ప్రసంగం చేయనున్నారు రాష్ట్రపతి.. మొత్తం 49 మంది MBBS విద్యార్థులు, 04 మంది పోస్ట్ డాక్టోరల్ సర్టిఫికేట్ కోర్సు విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేస్తారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వివిధ అధికారులు,AIIMS మంగళగిరి ఇన్స్టిట్యూట్ బాడీ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, పట్టభద్రుల విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.. ఇక, అక్కడి నుంచి హైదరాబాద్ బయల్దేరి వెళ్లనున్నారు రాష్ట్రపతి.. ఈ నెల 17 నుంచి 21వ తేదీ వరకు ఐదు రోజుల పాటు తెలంగాణలో పర్యటించనున్నారు.. హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో బస చేయనున్నారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని, తగురీతిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశించారు తెలంగాణ సీఎస్ శాంతికుమారి.

# బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారు కానీ, సర్పంచులకు లేదు..



**శాసనసభ / హైదరాబాద్ :** సర్పంచుల పెండింగ్ బిల్లుల చెల్లింపులపై అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. రూ.690 కోట్లు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని మంత్రి సీతక్క చెప్పారు.ఈరోజు రాష్ట్రంలో బడాబడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారు, కానీ సర్పంచులకు బిల్లులు చెల్లించడం లేదన్నారు. ఏడాది కాలం నుండి రూ.690 కోట్లు ఇవ్వకుండా సర్పంచులు, ఎంపీటీసీలను ఈ ప్రభుత్వం గోస గుచ్చుకుంటుందని తెలిపారు. గవర్నర్ ను కలిసి మొర పెట్టుకున్నారు, మంత్రులను కలిసి మొరపెట్టుకున్నారు. ఎక్కడిక్కడ వారిని అరెస్టులు చేశారు. కేసీఆర్ పల్లెలను అద్భుతంగా తీర్చిదిద్దారని హరీష్ రావు అన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వంటి గొప్ప కార్యక్రమాలు అమలు చేశారన్నారు. పల్లె ప్రగతికి ప్రతి నెల 275 కోట్లు, పట్టణ ప్రగతి కోసం 150 కోట్లు ఇచ్చామన్నారు.కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏడాది కాలంలో ఒక్క రూపాయి కూడా గ్రామ పంచాయతీలకు ఇవ్వలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ చెబుతున్న లెక్కలు. దేశవ్యాప్తంగా ఉత్తమ గ్రామపంచాయతీలు ప్రకటిస్తే 20 కిగాను 19 తెలంగాణ గ్రామాలకు వచ్చాయని తెలిపారు. తెలంగాణ పల్లెలు దేశానికి ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్, బీఆర్ఎస్ కే దక్కుతుందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక %ాఖీజ% నిధులు విడుదల కావడం లేదు, 15 ఫైనాన్స్ కమిషన్ బిల్లులు డైవర్ట్ చేశారని మండిపడ్డారు. జీపీ ఫండ్ కూడా ఖర్చు పెట్టుకోకుండా చేశారన్నారు. సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి అని తెలిపారు. అప్పులు చేసి, బంగారం కుదువపెట్టి గ్రామ పంచాయతీ పనులు చేశారన్నారు. నవంబర్ ఒక్క నెలలోనే బడా బడా కాంట్రాక్టర్లకు 1200 కోట్లు విడుదల చేశారన్నారు.చిన్న పనులు చేసిన సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి లకు బిల్లులు విడుదల చేయకుండా పగ బట్టారు, కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయక పోవడం వల్ల రోగాలు పెరిగాయన్నారు. తెలంగాణకు పోతే చికెన్ గున్యా ఉంది, వెళ్ళకండి జాగ్రత్త అని అమెరికా హెచ్చరించిన దుస్థితి అన్నారు. ఇది దేశానికి, తెలంగాణకు అవమానం అన్నారు. సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ లకు 9 నెలలు అయినా జీతాలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. చేసిన పనులకు బిల్లులు ఇవ్వరు, జీతాలు ఇవ్వరన్నారు. అప్పులు కట్టలేక వారు చాలా బాధల్లో ఉన్నారన్నారు. ఇప్పటికైనా బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టమైన తేదీ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## నేడు పోలీసుల విచారణకు మాజీ ఎమ్మెల్యే షకీల్ కొడుకు సాహిల్..




**శాసనసభ / హైదరాబాద్ :** పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు బోధన్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కొడుకు సాహిల్ విచారణకు హాజరుకున్నారు. నేడు పోలీసుల విచారణకు హాజరు కావాల్సిందే అని ఇటీవలే హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో సాహెల్ దుబాయ్ నుంచి హైదరాబాద్ కు రానున్నారు.పంజాగుట్ట పోలీసుల ఎదుట లొంగిపోను న్నారు. గత ఏడాది డిసెంబర్ 23న ప్రజా భవన్ గేట్స్ ను రాష్ డ్రైవింగ్‌తో ఢీ కొట్టాడని సాహిల్‌పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు. కేసు ఫైల్ అయినా తర్వాత సాహెల్ దుబాయ్ పారిపోయాడు. ప్రస్తుతం దుబాయ్‌లో ఉన్న సాహెల్ హైదరాబాద్ రావాల్సిందేన ని.. పోలీసుల విచారణకు హాజరుకావాల్సిందేనని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.అయితే, ప్రజాభవన్ గేట్లను ఢీకొన్న కారు కేసులో సాహెల్ ను తప్పించి డ్రైవర్ అసిఫ్ ను నిందితుడిగా చేర్చేందుకు పంజాగుట్ట సీఐ దుర్గారావు చేసిన ప్రయత్నం బయటకు రావడంతో.. ఉన్నతాధికారులు అతడ్ని సస్పెండ్ చేశారు. ఇందులో బోధన్ ఇన్ స్పెక్టర్ ప్రేమ్ కుమార్, అబ్దులా వాహేద్ ను కూడా నిందితులుగా చేర్చడంతో.. మొత్తం ఈ కేసులో నిందితుల సంఖ్య ఎనిమిదికి చేరింది.ఈ కేసులో నిందితుడిగా ఉన్న సాహెల్ దుబాయ్ పారిపోయేందుకు డ్రైవర్ అసిఫ్ సహకరించ గా.. అర్షద్, సోహెల్ లను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించారు. మాజీ ఎమ్మెల్యే షకీల్, సాహెల్ కోసం పోలీసులు ఇప్పటికే లుక్ అవుట్ నోటీసులు కూడా ఇచ్చారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్ రావాలి..
## కౌశిక్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



**శాసనసభ / హైదరాబాద్ :** వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ రావాలని ఎమ్మెల్యే అన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనేది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే బీఆర్ఎస్ ది కాదని క్లారిటీ ఇచ్చారు.అసెంబ్లీ మీడియా పాయింట్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. బీఏసీలో చర్చ జరగకుండా అసెంబ్లీలో ఎజెండా ఎలా పెడతారు? అని ప్రశ్నించారు. టూరిజం మీద చర్చ కాదు..లగచర్ల బాధితుల మీద చర్చ పెట్టాలన్నారు. రేవంత్ రెడ్డి కి ఓటు వేసినందుకు లగచర్ల వాసులకు బేడిలు వేశారని మండిపడ్డారు. వాళ్ళు ఏమి తప్పు చేశారో రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి అల్లుడు, అదానీ కోసం భూములు గుంజుకుంటున్నారన్నారు. హరి నాయక్ కు గుండె పోటు వస్తే కుటుంబ సభ్యులకు కూడా సమాచారం ఇవ్వలేదన్నారు.హరి నాయక్ కు ఏమైనా అయితే ఎవరు బాధ్యులన్నారు. హరి నాయక్ కు గుండె పోటు వస్తే అంబులెన్స్ లో కాకుండా పోలీస్ వాహనంలో హాస్పిటల్ కు తీసుకు వెళ్లారని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తెలిపారు. సభలో లగచర్ల రైతుల మీద చర్చ చేయాలని డిమాండ్ చేశారు. టూరిజం మీద చర్చ ఏముంది కేవలం డిల్లీ, జైల్ టూరిజం మాత్రమే రాష్ట్రంలో జరుగుతున్నాయ న్నారు. పదుల సార్లు సీఎం డిల్లీకి వెళ్ళారు కానీ ఒక్క రూపాయి కూడా తీసుకు రాలేదన్నారు. టెర్రరిజం నడిపినట్టు రాష్ట్రంలో పాలన నడుస్తుందని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సభలో రుణమాఫీ, రైతు భరోసా, లగచర్ల మీద చర్చ చేయాలన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ రావాలని జనాలు కోరుకుంటున్నారన్నారు.2027 లో ఎన్నికలు రావాలని కోరుకుంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ రావాలి అనేది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే బీఆర్ఎస్ ది కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో పట్నం నరేందర్ రెడ్డి రేవంత్ రెడ్డిని చిత్తు చిత్తు ఓడగొడుతారన్నారు.

## అప్పటి నుంచే కొత్త రేషన్ కార్డులు.. మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన

**సన్నబియ్యం కూడా..**

రేషన్ కార్డులపై ప్రజలు ఎదురు చూస్తున్న తరుణంలో సివిల్ సప్లయ్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కార్డుల జారీపై కీలక అప్‌డేట్ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మండలిలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు ఉత్తమ్. అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇస్తామని అన్నారు. త్వరలో ఈ ప్రక్రియ షురూ అవుతుందన్నారు. సంక్రాంతి పండుగ నుంచి రేషన్ కార్డుల మంజూరు మొదలవుతుందన్నారు ఉత్తమ్. ఇప్పటికే ఈ విషయంపై క్యాబినెట్ సబ్ కమిటీ వేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 36 లక్షల మందికి కొత్తగా రేషన్ కార్డ్స్ ఇవ్వనున్నట్లు సమాచారం. కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు సన్నబియ్యాన్ని కూడా అర్హులకు అందిస్తామని అసెంబ్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ ప్రకటించారు.

**అర్హులకే ఇవ్వాలి**

రేషన్ కార్డుల జారీపై శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కీలక సూచనలు చేశారు. అవసరం ఉన్నవారికే కార్డులు ఇవ్వాలన్నారు. అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు. కొందరు అనర్హులు కూడా రేషన్ కార్డులు పొంది సర్కారు ఖజానాకు గండికొడుతున్నారని తెలిపారు. పేదలకు మాత్రమే ప్రభుత్వం సరుకులు పంపిణీ చేయాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. కాగా, ప్రస్తుతం రాష్ట్రంలో 89.96 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ఇప్పుడు అదనంగా మరో 36 లక్షల కొత్త కార్డులు మంజూరు చేసేందుకు సర్కారు సిద్ధమవుతోంది.

( మొదటి పేజీ తరువాయి )

# భూమిలేనివారికి రూ.6 వేలు.. తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దాదాపు 5 గంటలకు పైగా కేబినెట్ సమావేశం జరిగింది.డిసెంబర్ 28న భూమిలేనివారికి రూ.6 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు జారీ చేసేలా మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. కేటీఆర్ ఈ-ఫార్ములా రేస్ నిధుల బదలాయింపుపై విచారణకు గవర్నర్ ఆమోదం తెలిపారని ప్రభుత్వం వెల్లడించింది. న్యాయనిపుణుల సలహాలు తీసుకుని గవర్నర్ ఆమోదం తెలిపారని.. సీఎస్ ద్వారా ఏసీబీకి లేఖ పంపుతామని ప్రభుత్వం పేర్కొంది.కేటీఆర్ ను అరెస్టు చేస్తే రాష్ట్రం అగ్నిగుండం అవుతుందనడం వారి అహంకారపురిత మాటలకు నిదర్శనమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్షంగా విమర్శలు చేయడంలో తప్పు లేదన్నారు. కక్ష పూరితంగా కాంగ్రెస్ వ్యవహరించడం లేదని.. తప్పులను బయటకు తీసి చర్చలో పెట్టామని మంత్రి పేర్కొన్నారు. ఐఏఎస్ అరవింద్ కుమార్‌పై కూడా చర్యలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు.

# డిసెంబరు 17న లోక్‌సభ ముందుకు 'జమిలి' బిల్లు..!

లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు ఉద్దేశించిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ప్రణాళిక ఎట్టకేలకు పార్లమెంట్ ముందుకురానుంది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లు ను కేంద్రం మంగళవారం (డిసెంబరు 17న) లోక్‌సభ లో ప్రవేశపెట్టనుంది. ఈమేరకు ప్రభుత్వ అధికారిక వర్గాలు వెల్లడించాయి. అనంతరం దీన్ని ఉభయసభల సంయుక్త కమిటీకి పంపించాలని కేంద్రం సిఫార్సు చేసే అవకాశాలున్నట్లు తెలిపాయి.కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ మంగళవారం ఈ బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నట్లు సదరు వర్గాలు తెలిపాయి. జమిలి ఎన్నికల నిర్వహణపై అనేక అనుమానాలు నెలకొన్నవేళ దీనిపై విస్తృత సంప్రదింపుల కోసం బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీ కి పంపించాలని స్పీకర్ ఓం బిర్లాను కేంద్రమంత్రి అభ్యర్థించనున్నారు. అనంతరం దీనిపై ప్యానెల్ కమిటీ ఏర్పాటుకు సభ్యులను ప్రతిపాదించాలని సభాపతి పార్టీలను కోరనున్నారు. సాయంత్రానికి కమిటీ సభ్యులను ప్రకటించే అవకాశం ఉంది.పార్లమెంట్‌లో పార్టీల సంఖ్యాబలం ఆధారంగా కమిటీలో వారికి చోటు దక్కుతుంది. అంటే అతిపెద్ద పార్టీ అయిన భాజపా నుంచి ఒక ఎంపీ కమిటీ ఛైర్మన్‌గా ఉంటారు. తొలుత ఈ ప్రతిపాదిత కమిటీకి 90 రోజుల సమయం కేటాయిస్తారు. అవసరాన్ని బట్టి ఆ తర్వాత దాన్ని పొడిగిస్తారు.లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటే స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో జమిలి ప్రణాళికకు ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి పక్కనబెట్టి.. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోసం రూపొందించిన రెండు బిల్లులను కేంద్ర కేబినెట్ ఈనెల 12న ఆమోదించింది. వీటిని ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే లోక్‌సభ ముందుకుతీసుకురావాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉంది. ప్రస్తుత శీతాకాల సమావేశాలు ఈనెల 20తో ముగియనున్నాయి.

## అమిత్ షాకు చేతకాకుంటే 1.25 కోట్ల సోదరీమణులకు అప్పగించాలి: కేజ్రీవాల్

మహిళలు బాధితులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఢిల్లీలో రెండు ప్రభుత్వాలు ఉన్నాయని, ఒకటి కేజ్రీవాల్‌ది అయితే రెండోది కేంద్ర ప్రభుత్వమన్నారు. పాలు, కూరగాయలు, పప్పులు, బియ్యం ధరలను కేంద్ర ప్రభుత్వం భారీగా పెంచిందని ఆరోపించారు. వారు ద్రవ్యోల్బణం పెంచుకుంటూ పోతుంటే తమ ఢిల్లీ ప్రభుత్వం మాత్రం ప్రజలకు అన్నీ ఉచితంగా వచ్చేలా చేస్తోందన్నారు.ఎన్నికల తర్వాత మహిళల ఖాతాల్లో తాము వేయబోయే రూ.2,100ను కూడా కేంద్రం తప్పుబడుతోందని ఆరోపించారు. డబ్బు వృథా చేస్తున్నారంటోందని, మహిళలు బాగుపడటం బీజేపీకి ఏమాత్రం ఇష్టం లేదని విమర్శించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ వద్ద ఎలాంటి అజెండా లేదని ఎద్దేవా చేశారు.

## భూములు ఇవ్వకపోతే జైల్లో పెడతారా?

గతంలో సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డికి నోటీసులిస్తే అప్పటి స్పీకర్ చర్చకు అనుమతి ఇచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు."ఎమ్మెల్యే ప్రొటోకాల్ ఉల్లంఘనలపై స్పీకర్‌కు ఫిర్యాదు చేశాం. ప్రభుత్వ కార్యక్రమాలకు కాంగ్రెస్ ఇంఛార్జ్‌లను పిలుస్తున్నారు.. మా ఎమ్మెల్యేలను పిలవడం లేదు. వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై ప్రత్యేక చర్చ జరపాలని స్పీకర్‌ను కోరాం. 'మా భూమి మేము ఇవ్వం' అన్న పాపానికి లగచర్ల రైతులను జైల్లో పెట్టారు. భూములు ఇవ్వకపోతే జైల్లో పెడతారా? జైల్లో రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. రైతుల బాధలు సమస్యలు కావా? అక్కడి రైతులు ఇబ్బంది పడుతుంటే పర్యాటకంపై చర్చ అవసరమా? సీఎం ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు.. ఒక్కపైసా తేలేదు. ప్రశ్నించిన వారిని జైలుకు పంపుతున్నారు. లగచర్ల ఘటనపై అసెంబ్లీలో చర్చ పెట్టకుండా రేవంత్ రెడ్డి పారిపోయారు. రాష్ట్రంలో ఉన్నది ప్రజా ప్రభుత్వం కాదు.. అరాచక ప్రభుత్వం. కొడంగల్ ప్రజల తరఫున భారాస, కేసీఆర్ ఉన్నారు. రైతుల తరఫున మేం పోరాటం చేస్తాం" అని కేటీఆర్ తెలిపారు.

## జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు జారీ చేస్తామని స్పష్టీకరణ

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సోమవారం నాడు శాసనమండలిలో మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను దశలవారీగా భర్తీ చేస్తామని తెలిపారు. ఖాళీలను అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షలు నిర్వహిస్తామన్నారు.ఇప్పటికే ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు జారీ చేస్తామని చెప్పారు. ప్రశ్నపత్రాల లీక్, మాల్ ప్రాక్టీస్ జరగకుండా పారదర్శకంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గత పదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నిర్వహించడంతో పాటు నియామక పత్రాలు అందజేశామన్నారు. ఉద్యోగార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఉద్యోగాల భర్తీ కోసమే జాబ్ క్యాలెండర్ ప్రకటించామని భట్టి విక్రమార్క తెలిపారు.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918